# వాగ్గేయకారులే తెలుగు భాషను భక్తితో రంగరించి 'భాషా' సౌరభంలో బంగారం పండేట్టు చేసారు!!

సంతోషాగర్భ శ్రీమంతులను చేసే సంగీతం వినా ఏమున్నదే మనసా? - నా(ర)దయోగీ త్యాగరాజూ యోగీరాజూ వాగ్గేయరా ధారా జాధిరాజులన్ మించీ తెలుగు వెలుగుకెవరు సేవలొనర్చారే మనసా!!

సామవేదపర సంగీత సారముతో తెలుగు భాషను తరతరాలకూ తరగని వెలుగై ఉండునట్లు తెలుగు వాగ్గేయకారులే తెలుగు భాషా సొగసులు పండించడంతో భక్తి, జ్ఞాన, విజ్ఞాన, షోడష కళలను వరిసింపచేసారు. తరులు, గిరులు, నదులు, నదములు, సాగరములు, అంబరమున సూర్యచంద్రులు, నక్షత్రములు, పృథివిని పచ్చదనం వర్ధిల్లుటకు వాగ్గేయకారుల సాధన ఫలం సంగీత, నృత్య, లలిత కళల్తో 'మోక్ష' సామ్రాజ్యమందు తెలుగు వెలుగులనీనుతూ ప్రతీ రాత్రీ పున్నమి రాత్రిగా ప్రభవింపచేసారు. వారిని స్మరణ చేసుకోకుంటే మనం ధూర్తులమవుతాం.

నాదాధీనం జగత్ సర్వమ్ - అను సామవేదం వాక్కును దివ్యవాక్కుగా గ్రహించినవారు తెలుగువారు. బ్రహ్మసామవేద గానాసక్తుడు. శంకరుడు నృత్యనాదప్రియుడు. మతంగ, భరత, శుక, శౌనక, నారద, తుంబుర, హనుమంతాదులు, ఋషులు నాద బ్రహ్మోపాసనా మార్గంలోనే భక్తినీ, ముక్తినీ, మోక్ష సామ్రాజ్యాన్ని పొందారు. ఐహికా ముష్మికాలెన చతుర్విధ పురుషార్థములు, భగవత్ సాక్షాత్కరం 'సరిగమపదని' సప్తస్వర పునాదిలపై తెలుగు వాగ్గేయకారులు సంగీత హర్మ్యం నిర్మించి హర్షవర్షాన్ని కురిపించారు, భక్తితత్వం ద్వారా పరమేశ్వరుని సుస్వర భక్తివిలాస సంగీతంతో తెలుగు అక్షరాన్ని అజరామరం చేసారు.


జగదానందకారకుడు పరమేశ్వరుడు. ఆయనకు ఆనందం కల్గినప్పడే నాద మధురత్వాన్ని ఆలంబనగా చేసుకుని తాండవ నృత్యం చేయడం - శబ్దంలోని స్వరలయ మాధుర్యం గంగాఝురిగా జ్వలించి, సకల చరాచర ప్రకృతినే పులకింపచేయడం. ఆ పద సౌరు-

జటాఝుటగల జ్జల ప్రవాహ పావిత స్థలే
గలేవల్యంబ్యలంభితాం భుజంగతుంగపాలికామ్
డమడ్డయడ్డమడ్డాయన్నినాద వడయర్వయమ్
చకార చండతాండవం తనోతు నశ్శివశ్శివమ్
దగద్ధగద్ధగ జ్జ్వలల్లలాటపట్టపావకే
ధరాధరేంద్ర నందినీ విలాసబంధ బంధు
స్ఫురద్దృగంత సంతతి ప్రమోద మానమానసే -

ఇలా సాగే ధ్వనిద్ధగలతో సాగెడు శివతాండవం ప్రకృతిలోని పశుపక్ష్యాదులను సహితమూ పరవశింపచేసినందువల్లనే జగదానంద కారకా అంటూ నాదనృత్యాది అధిదేవతయైన పరమేశ్వరునికి తొలి తొలకరిలా చిలకరింపడానికి ముందే యోగిసత్తముడైన సిద్ధేంద్రుడు శివుని నటనా నాదసొంపు కాద్యుడయ్యాడు. కూచిపూడి నృత్యానికి బీజాలు నాటిన యోగిపుంగవుడు. నర్తనం చేసి పదరవళుల ప్రసిద్ధితను నాట్యంలో చూపారు. విశేషం ఏమంటే మగవారితోనే స్త్రీ పాత్రలను ధరింపచేసి స్త్రీలు ఇలా చేయగలరా - అనే నమ్మకంతో భామాకలాపాన్ని శృంగార రస సిద్ధిని అనుభవింపచేసిన తొలి నృత్య గురువూ ఆయనే! ఆద్యుడూ ఆయనే!



## క్షేత్రయ్య 1590-1670



సిద్ధేంద్రయోగి ప్రభావంతో ఉన్న కూచిపూడి అగ్రహారానికి ఆనుకుని ఉన్న మువ్వ గ్రామంలో పుట్టిన క్షేత్రయ్య అష్టవిధ నాయకుల చేత అనేక పదాలతో అభినయం చేయించారు. తంజావూరు రాజు విజయరాఘవుని కొలువులో వెంకటమఖి సహధ్యాయంతో అటు మేలురకం సంగీతానికి ఇటు మేలు రకం అభినయానికి మెరికల వంటి పదాలను కూర్చి మువ్వగోపాలునికి, ఖ్యాతి తెచ్చి పెట్టారు.



## మునిపల్లె సుబ్రహ్మణ్య కవి

**1630-1695**

చిత్తూరు జిల్లా కాళహస్తి క్షేత్రం జన్మస్థలం. 18వ శతాబ్దపు దామెర్ల వంశజుల కాలంలో మునిపల్లెవారు ప్రాచుర్యం పొందారు. అధ్యాత్మిక రామాయణం సంస్కృతంలో వేదవ్యాసుడు వ్రాయగా, తెలుగులో కీర్తనల రూపంలో ఈయన రచించి, ఆలపించి, వాల్మీకి రామాయణం సకలార్థ సాధకం అయితే, అధ్యాత్మిక రామాయణం మోక్షదాయకమనే నానుడి వచ్చినది వీరివల్లనే. వంద సంవత్సరాల క్రితం తెలుగునాట ప్రతి ఇంట గృహిణులు ఈ కీర్తనల్ను పాడుకొనేవారు. శివతత్వం, విష్ణుతత్వం రెండూ కలసి ఉన్న సంప్రదాయ కీర్తనలు కావడమే సంగీత విద్వాంసులు కూడా కచేరీలలో పాడుతూండే వారు దేవదాసీలు ఆలయాలలో పాడుతూ నృత్యం చేసేవారు. "అందముగా ఈ కథ వినవే రజతాచలసదనా" "వినీలవేణి వినుతగుణవైని వినవే శార్వాణీ" కీర్తనలు జనం మనంలో కలిసిపోయాయి.

## సిద్ధేంద్రుడు 1302-1390




సిద్ధప్పగా పిలవబడిన సిద్ధేంద్రుడు యోగత్వం సిద్ధించి సిద్ధేంద్రయోగి అయ్యారు. శివతాండవ భంగిమనుంచీ "భామనే సత్యభామనే" పది ఆరు వేల కోమలులందరిలోన ప్రేమదాననే" అని సత్యభామా విరహాన్ని సుస్సుందరంగా కనిపించే సత్యభామ కృష్ణుని ఇష్టసఖిగా చేసారు. సుందరసుకుమార రసజ్ఞతల అష్టవిధ నాయక తత్వముతో దైవత్వము పొందిన సత్యభామ భక్తురాలు. ఏడు శతాబ్ధాలుగా విశేషంగా తెలుగువారిని అలరించిన భామను వేల సం॥లు చిరంజీవిగా ఉండేట్టు, భామాకలాపం కూచిపూడి సంప్రదాయ నృత్యానికి ఆద్యుడు సిద్ధేంద్రయోగి. చిరంజీవులుగా విశాల విశ్వంలో తెలుగువారికి విశిష్ట స్థానం కల్పించిన కూచిపూడి నృత్య మహనీయుడు!

## అన్నమయ్య

**1408-1508**

వైష్ణవ మతం యొక్క అలంకార ప్రాధాన్యతను, హిందూ మతం యొక్క అద్వైయిత సిద్ధాంతాన్ని మేలు కలయిక జీవిత సాఫల్యానికి శృంగారం. కావాలని జానపదంగా మలచి ఏది వ్రాసినా, నీకే అని శ్రీ వెంకటేశ్వరస్వామిని 32 వేల కీర్తనలతో కొలిచి తరించాడు. అదివో, అల్లదివో అని వెంకటాచలాన్ని నడుస్తూ, అన్ని మంత్రములు "ఇందే" ననే వెంకటేశు మంత్రాన్ని తారక మంత్రంగా నారాయణ మంత్రంతో సంధించి, ఆరాధన అలతి అలతి పదాలతో అమ్మవారితో శృంగార కీర్తనలు, ''బ్రహ్మ కడిగిన పాదము" అని, "బ్రహ్మమొక్కడే పరబ్రహ్మమెుక్కడే'' అనే తత్వాల్ని స్వామికి వినిపించి "జో అచ్యుతానంద" లాలి పాటతో నిదురబుచ్చగలిగిన వాడొక్క అన్నమయ్యే. ఈనాడు ప్రపంచంలో వెంకటేశ్వర స్వామి వంటి దైవం లేదని... అన్నమయ్య ఢంకా బజాయించి చెబుతూ, బహులేత ముఖ శైలీ చూపించిన వాగ్గేయకారుడు.



## సద్గురు శ్రీశ్రీశ్రీ త్యాగరాజ స్వామి 1767-1847

త్యాగోపనిషత్ – 740 కీర్తనలు 268 రాగాలలో కూర్చి "త్యాగోపనిషత్" అనే మకుటాన్ని పొంది భారతదేశ ఇతిహాస కవులు వాల్మీకి, వ్యాసులతో సరితూగినవారు త్యాగ(రాగ) రాజు. పరమార్థాన్ని భక్తితో రంగరించి చూపించారు. "స్వరార్ణవం"లోని ఆరోహణ అవరోహణ కీర్తనలు దివినించి భువికి తెప్పించుకున్న మహాత్ముడు. "సంగీతజ్ఞానము భక్తివినా సన్మార్గము కలదే" అని విశ్వసించి, ఆచరిస్తూ, ఆర్తి, ఆనందం, ఆరాధనం, ఆహ్వానం, అర్పణం, ఆవేదనం, అన్వేషణం, అభ్యర్థనం – ఎన్ని అనుభూతుల్లో అవన్నీ రామాంకితంగా పరవశించే 24 వేల సంకీర్తనం చేశారు. మన సంగీత శాస్త్రం – మన గురుపరంపరకి అవే మూలస్థానం. ఆయన ఆవిష్కరించిన, ఆలపించిన రామగాన సంకీర్తనాలు ఒక సంప్రదాయంగా భాసిల్లి విశ్వవ్యాప్తమయినాయి. తెలుగు వారొక్కరే కాక తమిళులు, కన్నడీగులు, మలయాళీలు అబ్బురంగా వారి కీర్తనలను ప్రచారం చేసారు, చేస్తున్నారు. తెలుగు భాషను ఇలా సంగీత సంప్రదాయంతో తెలుగు భాషను కూడా పరిరక్షించినవాడు త్యాగరాజస్వామి ఒక్కరే.

**వర్ధంతి : పుష్య బహుళపంచమి**

## శ్రీశ్రీశ్రీ నారాయణ తీర్థులు 1675-1745



"కష్ణం కలయ సఖిసుందరం" అని శ్రవణమయ్యేసరికి నారాయణతీర్థులే స్ఫురణకు వస్తారు. 'శ్రీకృష్ణ లీలా తరంగణి సలలిత సాహిత్యలాహిరి స్వరకల్పనలో మధురభక్తి తరంగాల మనసుని వ్రేపల్లెలోకి తీసుకుని వెడ్తుంది. మన రాష్ట్రానికి చెందిన ఈ మహావాగ్గేయకారులు శ్రీ నారాయణతీర్థుల సాహిత్యం అంతా సంస్కృత భాషా సంభరితమైనందున భారతదేశమంతా ఆయన తరంగాలు విస్తరించి నినదించాయి. గుంటూరు జిల్లాలోని 200 కుటుంబాలకు నేటికి కులదైవం నారాయణతీర్థులు. సంగీత సాహిత్య నృత్య కళారాధకులకి నిత్యవందనీయుడు నారాయణతీర్థులు.

**జయంతి : ఆషాఢ శుద్ధ ఏకాదశి, వర్ధంతి : మాఘ శుద్ధ అష్టమి**

## రామదాసు 1620-1680



ముస్లిమైన "కబీరు" ఉపదేశంతో రామనామం మంత్రం జపించి, మతసామరస్యానికి సంకేతంగా నిలిచాడు. తెలుగువారి అయోధ్యానగరి భద్రాచలం, వైకుంఠరాముడు కొలువైన ఈ ప్రదేశానికి, ఆ శ్రీరామునికి తన భక్తి ప్రపత్తులతో సంగీత, సాహిత్య హారతి అందించిన వాగ్గేయకారుడు రామదాసు. అసలు పేరు కంచర్ల గోపన్న భద్రాచలం పరిసరాల్లో తహశీల్దారుగా ఉద్యోగం చేస్తూ అక్కడ రామాలయాన్ని నిర్మించి వైభవోపేతంగా రామకల్యాణములను నిర్వహిస్తూ, నవాబుగారి ఆగ్రహానికి గురై కారాగారంలో బంధించబడ్డారు. ఆయన ఆ సమయంలో రామునిపై ఆర్ధ్రత నిండిన పరిపూర్ణ భక్తితో ఆలపించిన గీతాలు తేలిక భాషలో, నవరసభావాలతో, సహజాక్షఱ వాక్యాలతో సాగిన రామదాసు కీర్తనలు భద్రాద్రి రామునికి వెలుగారని కర్పూర హారతులు. తెలుగు భాషా పటిష్టతకు ఈయన ప్రధాన వాగ్గేయకారుడు. **జయంతి : మాఘ శుద్ధ తదియ.**

***ఇలా తెలుగు వాగ్గేయకారులు అకుంఠిత, అమేయ సంకీర్తనం కారణంగానే తెలుగు ఆచంద్రతారార్కమూ వర్ధిల్ల కలుగుతున్నది.***